# దేశానికే ఆదర్శం గజ్వేల్

- పదేండ్లలో గజ్వేల్‌ను సీఎం కేసీఆర్ తీర్చిదిద్దారు
- 3న గజ్వేల్ నియోజకవర్గంలో రూ.530కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించనున్న మంత్రి హరీశ్‌రావు
- 6వ తేదీలోగా అన్ని గ్రామాల్లో మరో రూ. 450కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- విలేకరుల సమావేశంలో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్ అర్బన్, అక్టోబర్ 1 : పదేండ్లలో సీఎం కేసీఆర్ గజ్వేల్‌ను దేశానికి ఆదర్శంగా అభివృద్ధి చేశారని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళితో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 3వ తేదీ నుంచి 6 వరకు గజ్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు రూ.980కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంలో హార్టికల్చర్, అటవీ యూనివర్సిటీలను ఏర్పాటు చేయడంతోపాటు ఎడ్యుకేషన్ హబ్‌లు, గురుకులాలు ఎన్నో ప్రారంభించి సీఎం కేసీఆర్ విద్యాభివృద్ధికి ఎనలేని కృషిచేశారన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో అంతర్గత మురుగునీటి వ్యవస్థ, చుట్టూ రింగురోడ్డు నిర్మాణం, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్మాణంతో యావత్ రాష్ట్రం చూపు గజ్వేల్‌వైపు సారించేలా చేశారన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు గజ్వేల్ అభివృద్ధిని చూసి ఆశ్చర్యపోతున్నారన్నారు. వేలాదికోట్లతో గజ్వేల్ నియోజకవర్గం అద్భుతమైన అభివృద్ధికి కేంద్రబిందువుగా మారిందన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా సొంతజాగలో ఇండ్లు నిర్మించుకునే వారికి రూ.3లక్షలు అందిస్తున్నారన్నారు. ఆర్‌అండ్‌ఆర్ కాలనీ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. ఇంతటి గొప్ప అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్‌ను మూడోసారి కూడా ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



గజ్వేల్‌లో సీఎం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

### రూ.530 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్న మంత్రి

గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్, ములుగు, వర్గల్, కొండపాక మండలాల్లో రూ.530 కోట్లతో చేపట్టి పూర్తిచేసిన అభివృద్ధి పనులకు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు ఎఫ్‌డీసీ చైర్మన్ తెలిపారు. 3వ తేదీ మంగళవారం ములుగు మండలంలో రెండు 33/11 సబ్‌స్టేషన్లు, పంచాయతీ భవనం, వర్గల్‌లో డీసీసీబీ బ్యాంకును ప్రారంభిస్తారన్నారు. అనంతరం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో రూ. 297.62 కోట్లతో నిర్మించిన రింగురోడ్డుతోపాటు రూ.158 కోట్లతో నిర్మించిన యూజీడీ పనులను, రూ.5కోట్లతో నిర్మించిన బస్‌స్టేషన్, రూ.3కోట్లతో నిర్మించిన కాటన్ మార్కెట్, రూ.34,22కోట్లతో నిర్మించిన మాతాశిశు దవాఖాన, అంబేద్కర్ భవనం, పద్మశాలీ భవనం, రాజీవ్‌పార్కు, పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించడంతోపాటు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, మెప్మా మహిళా సంఘాలకు రుణాలను పంపిణీ చేస్తారన్నారు. అనంతరం కొండపాకలో సమీకృత కార్యాలయ భవన సముదాయాన్ని మంత్రి ప్రారంభిస్తారన్నారు. మాతాశిశు దవాఖానలో బహిరంగ సమావేశంలో మం త్రి ప్రజలనుద్దేంచి ప్రసంగిస్తారన్నారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు నియోజకవర్గంలో ఆయా గ్రామాల్లో మరో రూ.450కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల ప్రజాప్రతినిధుల చేతులమీదుగా చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆత్మకమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, జడ్పీటీసీ పంగమల్లేశం, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు నవాజ్‌మీరా, జగదేవ్‌పూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నరేశ్, సోషల్ మీడియా ఇన్‌చార్జి శివకుమార్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, నాయకులు జిలాని, అహ్మద్, నర్సింహులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కారణజన్ముడు ముఖ్యమంత్రి కేసీఆర్

- ప్రతిపక్షాలకు ఎవుసం, ఎద్దు తెల్వదు
- వ్యవసాయాన్ని పండుగ చేసిన సీఎం కేసీఆర్
- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన



చేర్యాల మండలంలోని వేచరేణిలో జీపీ, హెల్త్ సబ్ సెంటర్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

చేర్యాల, అక్టోబర్ 1 : శాంతియుత మార్గంలో తెలంగాణ తెచ్చిన సీఎం కేసీఆర్ దేశచరిత్రలో నిలిచిపోతారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వేచరేణి గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించే పంచాయతీ భవనం, రూ.20లక్షలతో నిర్మించే హెల్త్ సబ్‌సెంటర్, గుర్జకుంట గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించే పం చాయతీ భవనం, చేర్యాలలో రూ.36లక్షలతో నిర్మించే షాదీఖాన కిచెన్‌షెడ్, వడ్డెర, మాల కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, కోర్టు హాలు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో మాట్లాడుతూ.. రాష్ట్రానికి ఏమి చేయలేదని ప్రచారాలు చేస్తున్న ప్రతిపక్షాలు ఒక్కసారి వారి స్వగ్రామాలకు వెళ్లి తెలుసుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్, బీజేపీ నేతలకు ఎద్దు, ఎవుసం తెలియదని, నాడు దండగ అన్న వ్యవసాయాన్ని నేడు సీఎం కేసీఆర్ పండుగలా చేసి చూపించారన్నారు. మేనిఫెస్టోల పేరిట తెలంగాణలో నానాయాగి చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో గ్యారంటీ స్కీమ్‌లను ఎందుకు అమలు చేయడం లేదన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర రైతులు తెలంగాణ సరిహద్దుల్లో 10గుంటల భూమి కొనుగోలు చేసుకుని బోర్లు వేసి వారి పొలాలకు నీటిని తరలిస్తున్నారంటే ఇక్కడ కరెంటు ఏవిధంగా ఉందో ఒక్కసారి తెలుసుకోవాలన్నారు. జనగామ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషిచేశానని తెలిపారు. కార్యక్రమాల్లో ఎం పీపీ వుల్లంపల్లి కరుణాకర్, ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్‌నర్సయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పెడుతల ఎల్లారెడ్డి, సర్పంచ్‌లు పుర్మ మమతారాంరెడ్డి, యేనుగుల దుర్గయ్య, కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీశ్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ బొమ్మగాని రవిచందర్‌గౌడ్, నాయకులు పర్వాటకం దుర్గారెడ్డి, ముచ్చంతుల చుక్కారెడ్డి, ఏనుగుల లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.



చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సారయ్య, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ జహంగీర్, డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి

# చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

- మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య
- మామిడ్యాల గ్రామంలో ఐలమ్మ విగ్రహం ఆవిష్కరణ

ములుగు, అక్టోబర్ 1 : రజాకార్లు, భూస్వాములను ఎదురించడంలో చాకలి ఐలమ్మ చూపిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకమని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య అన్నారు. ఆదివారం మండలంలోని మామిడ్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రజాకార్లు చేసిన ఆక్రమణలను ఎదురించిన ధీరవనితగా నిలిచారన్నారు. ఐలమ్మ ఆశయాలను కొనసాగించేందుకు యువత నడుం బిగించాలని సూచించారు. గ్రామాల్లో మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసుకుంటూ వారిని స్మరించుకోవడం అభినందనీయమన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్, బీజేపీ నాయకులను తరిమి కొట్టాలన్నారు. అన్నివర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జహంగీర్, డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, యూత్‌వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి అర్జున్‌గౌడ్, గౌడసంఘం రాష్ట్ర కార్యదర్శి అర్జున్‌గౌడ్, వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, సర్పంచ్ నాగరాణిశ్రీనివాస్‌గౌడ్, రజక సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్, సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చెత్త సేకరణలో సిద్దిపేట ఆదర్శం

- మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేర్గు మంజులారాజనర్సు, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

సిద్దిపేట, అక్టోబర్ 1 : ముందుతరాల వారి ఆరోగ్యం గురించి ఆలోచించి మంత్రి హరీశ్‌రావు పట్టణంలో మూడు రకాల చెత్తను వేరుచేయు పద్ధతిని ప్రారంభించారని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమంలో భాగంగా చేపట్టిన 'ఏక్ తారీక్ ఏక్ గంట ఏక్ సాత్ ఎన్మాస్' కార్యక్రమంలో వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వార్డు కౌన్సిలర్ బంధారం శ్రీలతో కలిసి పట్టణంలోని ఎర్ర చెరువు కట్టపై చెత్తను ఏరివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలందరూ చెత్తను మున్సిపల్ కార్మికులకు అందించాలన్నారు. సిద్దిపేటను మంత్రి హరీశ్‌రావు కృషితో 95 శాతం చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దుకున్నామన్నారు. కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు 'ఏక్ తారీక్ ఏక్ గంట ఏక్ సాత్ ఎన్మాస్' కార్యక్రమంలో పాల్గొని పట్టణంలోని 43 వార్డుల్లో బయట ఉన్న చెత్తను తొలిగించడం ఆనందంగా ఉందన్నారు. ఎర్ర చెరువు కట్టపై కలియ తిరిగుతూ గుర్రపు డెక్కను తొలిగిస్తున్న పద్ధతిని పరిశీలించారు. అంతకుముందు 24వార్డులో ఉదయం 10గంటలకు 'ఏక్ తారీక్ ఏక్ గంట ఏక్ సాత్ ఎన్మాస్' కార్యక్రమంలో పాల్గొని చెత్తను ఏరివేశారు. మున్సిపల్ కార్మికలకు 'స్వచ్ఛతా హీ సేవ-2023 ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ మల్లికార్జున్, కౌన్సిలర్ బర్ల మల్లికార్జున్, ఏఈ మహేశ్, వార్డు అర్ఫీలు, అధికారులు, సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



స్వచ్ఛతా హీ సేవ-2023 ప్రశంసాపత్రాలు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, అదనపు కలెక్టర్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380

★ Wanted Civil Engineer (Narayankhed Project) Mechanical Engineer (Sadsivpet, Factory) Mobile: 9346349908. Mail: expeeengineeringhr@gmail.com
NT-318387